# అందం

A అడల్ట్స్ ఓన్లీ కథ!

సి.ఎన్.చంద్రశేఖర్

''హలో రాఘవ గారూ రండి. మీ ఆఫీస్ దగ్గర డ్రాప్ చేస్తాను. ఈరోజు ఆర్టీసీ బస్సులు స్ట్రైక్. వాళ్ళకు సపోర్టుగా ఆటో వాళ్ళు కూడా స్ట్రైకు చేస్తున్నారు''

వీధిలో నిలబడి వున్న రాఘవ, శారద ముందు బైక్ ఆపుతూ అన్నాడు పవన్.

''నేను నడచి వెళ్ళిపోత ను, దగ్గరేగా మా ఆఫీస్. శారదకు కోఠీ లోని ఉమెన్స్ కాలేజీలో స ర్వీస్ కమీషన్ ఎగ్జామ్ ఉంది. ఎలా పంపాలా అని ఆలోచిస్తున్నాను'' అన్నాడు రాఘవ.

''అయితే ఒక పనిచేయండి. మీరు బైక్‌లో వెళ్ళి శారదగా రిని డ్రాప్ చేసి రండి. నేను మా యింట్లో ఉంటాను''

''నాకు డ్రైవింగ్ రాదండీ. వె స్పెడ్ అయితే డ్రైవ్ చెయ్య గలను. మీరు అటు వైపే వెళ్ళే ప ంలో శారదను డ్రాప్ చేయండి. అదీ మీకు యిబ్బంది లేకుంటేనే''

''భలే వారే. ఇందులో యిబ్బ ందేముంది. రండి''

పవన్ వెనుక కూర్చుని వెళ్తు శారదకు ఎంతో సంతోషంగా వుంది. రోజూ పవన్ ఆఫీసుకు బయలుదేరే సమయంలో బయట నుంచుని చూడటం ఆమెకు అలవాటు. ఎర్రగా, పొడుగ్గా సిని మా హీరోలా ఉండే పవన్ వెనుక కూర్చుని బైక్‌లో వెళ్ళినట్లు ఊహించుకొని ది. అది యింత త్వరగా నిజమవుతుందని అను కోలేదు.

''శారదగారూ. ఇదేనా మీరు ఎగ్జామ్ రాయబోయే సెంటరు''

ఉలిక్కిపడి ''ఆ.. అవును'' అంది బైక్ దిగుతూ.

''మనం వచ్చి అర్థవై సెకండ్లు యినా మీరు దిగకపోయేసరికి అనుమానం వచ్చింది''

''సారీ'' సిగ్గుపడుతూ అంది.

''ఎన్ని గంటలకు అయిపోతుంది మీ ఎగ్జామ్''

''సాయంత్రం నాలుగవుతుంది''

''మరి లంచ్''

చేతిలో ఉన్న లంచ్ బాక్స్‌ను చూపించింది.

''ఫర్వాలేదు. మీకు ముందు జాగ్రత్త ఎక్కువే. నేను నాలుగు గంటలకు వస్తాను. మీరు యిదే చోట ఉండండి''

''ఎందుకండీ. ఐదు గంటల నుండి బస్సులు నడుస్తాయిట. నేను బస్సులో వెళ్ళిపోతాను.''

''పరీక్ష రాసి బాగా అలసిపోయి ఉంటారు. ఆ రష్‌లో ఎలా వెళ్తారు. ఎటూ నేనూ యింటికి రావాలిగా. కాస్త ముందుగా బయలుదేరుతాను. అంతే. పరీక్ష బాగా రాయండి. నాలుగు గంటలకు మళ్ళీ కలుద్దాం'' అంటూ వెళ్ళిపోయాడు.

పరీక్ష అయ్యాక శారద పవన్ చెప్పిన చోటే నిలబడి అతని కోసం ఎదురుచూడసాగింది. సరిగ్గా నాలుగు గంటలకు పవన్ వచ్చాడు.

''ఎలారాశారు''

''ఫర్వాలేదు''

''మీరు తప్పకుండా పాసవుతారు''

''అలా అని ఎలా చెప్పగలరు?''

''అందమైన ఆడవాళ్ళకు తెలివితేటలు కూడా ఎక్కువగా ఉంటాయని నా అభిప్రాయం. రండి, కూర్చోండి.''


బైక్‌ను ఒక హోటల్ ముందు నిలిపాడు.

''ఇక్కడెందుకు ఆపారు?''

''ఎప్పుడో మధ్యాహ్నం తిన్నారు. అదీ అంత చిన్న బాక్స్‌లో పట్టేంత తిన్నారు. ఓ కప్పు కాఫీ త్రాగి వెళ్దాం రండి''

శారదకు తలనొప్పిగా ఉండటంతో కాఫీ తాగాలనే అనిపించింది. మౌనంగా అతన్ని అనుసరించింది.

టిఫిన్ ఆర్డర్ చేసి శారదతో ''మీరూ, రాఘవగారు పెళ్ళికి ముందే బంధువులా'' అన్నాడు.



''లేదే. ఎందుకలా అడిగా ు''

''మీరు ఆయన్ను చేసుక ్నారంటే మేనరికమేమో అనుకున్నాను''

శారద ఏం మాట్లాడలేద.

కాఫీ త్రాగాక బిల్లు చెల్లిం అన్నాడు.

''ఈరోజు చాలా మంచి ోజు''

ఎందుకన్నట్టు చూసింది.

''మీకు లిఫ్టియిచ్చే భాగ్య మీతో టిఫిన్ తినే అదృష్టం కలగటం వల్ల. నా డైరీలో రాసుకోదగ్గ రోజిది''

''కొంపదీసి నిజంగానే రా రు. సునందగారు చూశారంటే మీ పని అంతే.''

ఇద్దరూ నవ్వుకొన్నారు.

ఇంటికి వచ్చేసరికి రాఘవ ఆఫీసు నుంచి వచ్చి వున్నాడు. శారదను చూడగానే

''ఏం శారదా. పరీక్ష బా వ్రాశావా. వచ్చేటప్పుడు ఎలా వచ్చావు'' అని అడిగాడు.

''ఫర్వాలేదు'' అని మా ం చెప్పింది. రాజును చూసిన కళ్ళతో మొగుణ్ణి చూసినట్టు, పవన్‌ను చూసిన కళ్ళతో రాఘవను చూడలేకపోతోంది. నల్ల , సన్నగా ఉండే రాఘవను పెళ్ళి చేసుకోవడం తనకిష్టం రని ఎంత మొత్తుకున్నా తన తల్లిదండ్రులు ఒప్పుకోలే . గవర్నమెంటు ఉద్యోగం చేస్తున్నాడని, యిం కంటే మంచి సంబంధం తాము తేలేమని, రాఘవ మం వాడని, అందం శాశ్వతం కాదని, అసలు మగా కి అందం ఏమిటని నచ్చ జెప్పి రాఘవను తనకు కట్టబె ారు. పెళ్ళైన తర్వాత ఎలాగో రాజీపడింది. నిజానిక రాఘవ చాలా మంచివాడు. తనకు వంట పనుల్లో, యింట పనుల్లో ఎంతో సహాయం చేస్తాడు. తానేమడిగినా కొనిస్తా ు. ఆఫీసులో, ఊర్లో మంచివాడన్న పేరు సంపాదించుకున్నాడు. పెళ్ళి రెండేళ్ళైనా యింకా పిల్లలు లేరన్న ఆలోచన తప్పితే తనకింకే సమస్యలూ ు. జీవితం సాఫీగా గడచిపోతోందంటే యిన్నాళ్ళకు మళ్ళీ తనలో అసంతృప్తి మొద ంది. అందుకు కారణం పవన్. పవన్ అందం ఆమెని ఊహల్లో విహరింపజే ంది. అతని నవ్వు తన గుండెల్లో అలజడులు రేపుతుంది. 'పవన్ ఐ లవ్ యు' ుకొంది.

శారద ముఖం కడుక్కుని వచ్చేసరికి రాఘవ కాఫీ యిద్దరికీ సిద్ధం చేశాడు.

''కాఫీ మీరు చేశారా''

''అవును. పాపం పరీక్షరా అలసిపోయి వుంటావు కదా. అందుకని నేనే చేశాను'' అన్నాడు.

కాఫీ త్రాగి ''నేను కాసేపు ుడుకొంటాను. తలనొప్పిగా ఉంది'' అంటూ బెడ్ రూమ్‌లోకి వెళ్ళిపోయింది.

రెండు రోజుల తరువాత వయం పాల పాకెట్ కోసం వీధిలోకెళ్ళి పవన్ యింటివైపు చూసింది. పవన్ అతడి భార్య సునంద సూట్‌కేస్‌తో బయటికి రావడం చూసింది. బహుశా ట్టింటికి వెళుతుందేమో అనుకొంది. అరగంట తర్వాత పవన్ తిరిగొచ్చాడు. క లోపల పెడుతూ శారద యింటి వైపు చూశాడు. అతన్నే చూస్తూం శారద. చిన్నగా నవ్వాడు. తనూ నవ్వి లోపలికి వచ్చేసింది.

పదిన్నర గంటలకు కాలిం బెల్ మ్రోగితే తలుపు తీసింది శారద. ఎదురుగా పవన్. ఆశ్చర్యంగా అతన్నే చూ స్తుండిపోయింది.

''లోపలికి రమ్మనరా ఏమి ి?'' అన్నాడు.

ప్రక్కకు తప్పుకొంటూ ' రండి'' అంది.

సోఫాలో కూర్చుంటూ '' రీ రాఘవగారు కనబడరే'' అన్నాడు.

''లేకలేక యిప్పుడే బయ్య ి లైబ్రరీకెళ్ళారు. ఆదివారం వస్తే చాలు యిల్లు కదలరు''

''అదేమిటండీ అలా అంటారు. నేను యింట్లోనే ఉండనని మా ఆవిడ కంప్లైంట్''

''మీలాంటి వాళ్ళు ఉంటే అది వేరే సంగతి''

విషయం అర్థమైనట్లు చిన్నగా నవ్వాడు.

''మీ ఆవిడ ఊరెళ్ళినట్లున్నారు''

''అవునండీ. మీరన్నట్లు నాకు కూడా మా ఆవిడ ఊరెళ్తే పెద్ద రిలీఫ్. పోతే ఎప్పుడూ తన ఎదురుగానే ఉండాలంటుంది. మీలాంటి అందగత్తె ఎక్కడ పడిపోతానో అని తన భయం''

''వల వేస్తే పడిపోయేవారా మీరు''

''వల గట్టిదైతే తప్పదుగా''

''మీరు చాలా బాగా మాట్లాడతారు''

''నేను ఒట్టి మాటల మనిషినే కాదండోయ్. చేతల మనిషిని కూడా''

''ఆ విషయం నాకు తెలియదుగా''

''త్వరలోనే తెలుస్తుంది లెండి''

''ఉండండి. కాఫీ తెస్తాను'' అంటూ వంటింట్లోకి వెళ్ళి కాఫీ చేసి తెచ్చింది.

''అబ్బ కాఫీ చాలా అందంగా ఉందండి''

''రుచిగా ఉంది

## నమ్రతా దశ తిరిగేనా?

'అంజి' సినిమాలో చిరంజీవి సరసన ముంబాయి భామ నమ్రతా శిరోద్కర్ యమా హుషారుగా నటించేస్తోంది. నమ్రతా మంచి గ్లామర్ గాళ్. బాలీవుడ్‌లో పెద్దగా కలిసిరాలేదు ఆమెకి. 'అంజి' సినిమా అయినా నమ్రతా కెరీర్‌ని మలుపు తిప్పుతుందేమో!

-మానస



ఇన్నో''

''మీ అందమైన చేతులతో చే[...]రు కనుక అలా అన్నాను''

''మీకు నా అందాన్ని పొగడ్డం తప్ప వేరే మాటలు రావా'' [...]రుకోపంగా అంది.

''ఓకే. ఇక మాటలు చాలిస్తా[...]'' అని మళ్ళీ తనే

''రేపు నేను ఆఫీసుకు లీవు [...]డతాను. మనం ముగ్గురం మార్నింగ్ షో సినిమా కెళదామా?'' అన్నాడు.

''ఆయన సాధారణంగా ఆఫీ[...]కు సెలవు పెట్టరు. సినిమా[...]తే అసలు పెట్టరు''

''పోనీ మనిద్దరం వెళదాం''

''ఎవరైనా చూస్తే'' భయంగా అంది.

''ఇంత పెద్ద సిటీలో మనల్ని [...]రు గుర్తుపడతారు. మనం విడివిడిగానే వెళ్దాం. థియేటర్‌లో కలుసుకొందాం''

సినిమా పేరు, థియేటర్ పే[...] చెప్పాడు. అయితే శారద సినిమాకు వెళ్ళ లేదు. ఎవరైనా చూస్తారన్న సంశ[...]ం, భర్తకు తెలుస్తుందన్న భయం వల్ల వెళ్ళలేక పోయింది. పదకొండు గంటలక[...] ఫోనొస్తే రిసీవర్ తీసింది.

''హలో శారదగారా''

''అవును''

''సినిమాకు రాలేదేం''

ఆమె జవాబు చెప్పలేదు.

★ ★ ★

ఆ రోజు రాఘవ క్యాంప్ ఉం[...]ని పెందలాడే వెళ్ళిపోయాడు. ఏమీ తోచక ఎని మిది గంటలకు పవన్ యింటి వ[...]ందుకెళ్ళి కాలింగ్ బెల్ నొక్కింది. తలుపు తీసిన పవన్ భార్య సునందను చూసి ఆ[...]శ్చర్యపోయింది.

''మీరు..మీరు ఊరి నుండి [...]ప్పుడొచ్చారు?'' అనాలోచితంగా అనేసింది.

''నిన్న రాత్రి వచ్చాను. మీరు [...]రి నా కోసం రాలేదా. మా వారి కోసం వచ్చారా''

''అబ్బే..ఆ..అవును. ఆయ[...] కంపెనీలో డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ యిస్తున్నా రని పేపర్లో చదివాను. ఆ వివరా[...] మాట్లాడుదామని''

''ఆయన బయటికెళ్ళారు [...]డి. కూర్చోండి. సెలవు రోజు కూడా యింట్లో ఉండరు ఈయన. క్లబ[...], ఫ్రెండ్స్ యివే ఆయన లో[...]కం. మీ ఆయ నలా సెలవురోజు భార్యతో గడప[...]చ్చనే ఆలోచనే లేదు.''

''అవి కూడా అవసరమేలెం[...] మగవాళ్ళకు యిల్లూ, ఆఫీసు తప్ప మరో ప్రపంచం లేకపోతే మనకే విసుగొ[...]ంది.''

''మీరు భలే తమాషాగా మా[...]ట్లాడుతారు. ఉండండి. కాఫీ తీసుకొస్తాను''

''వద్దండీ. ఇప్పటికే యింట్లో రెండు సార్లు తాగాను. మీరు కూర్చోండి. కాసేపు మాట్లాడుకొందాము'' [...]ంది శారద.

''మీ జంటను చూస్తే చాలా [...]సూయ[...]చ్చుతేస్తుంది నాకు'' అంది సునంద.

''మీరు తమాషా చేస్తున్నారు'' [...]నొచ్చుకుంటూ అంది శారద.

''ఫ..ఫ..అలా ఎందుకనుకో టారు? నేను నిజంగా చెప్తున్నాను మాకే అందం రంగులో, దూప[...] ఖల్లో ఉండవు. అతని క్యారెక్టర్‌లో ఉం[...]ంది. మీ ఆయన్నే చూడండి. ఆయన [...]య కాస్త తక్కువైనా ఆమె ఉన్నంతలో [...] ఉన్నట్లు ఆయన ముఖమే చెబు[...]ంది. మనసు అందంగా లేకుండా మని[...]ంత అందంగా ఉన్నా ప్రయోజనం [...]. ఆ విషయంలో మీరు చాలా అదృష్ట[...] తులు''

''నేను మీ యిద్దరి గురించి అనుకొంటూ ఉంటాను. ఇద్దరూ మేడ్ ఫర్ యీచ్ అదర్‌లా ఉంటారని. మీది అందమైన జంట అని''

''అందమే ఆనందం'' అని ఎవరన్నారో కాని అది నిజం కాదనిపిస్తుంది నాకు. అందం వల్ల అనవసరమైన ఆలోచనలు, భయాలు తప్ప ఆనందం కనిపించటం లేదు.''

''అంటే మీరు ఆనందంగా లేరా''

''ఉంటే యిలా సెలవురోజు ఒంటరిగా కూర్చొని ఉంటానా చెప్పండి''

''పవన్ యిప్పుడు మిమ్మల్ని బాగానే చూసుకొంటున్నారుగా''

''పవన్ ఆడవాళ్ళ ఆలోచనలకూ, అభిప్రాయాలకూ చాలా విలువ యిస్తాడు. సారీ, ఇచ్చినట్లు నటిస్తాడు. ఒకసారి ఆ ఆడది యితనికి లొంగిందా. ఇక అంతా తన యిష్టమే. కనీసం మనిషిగా కూడా గౌరవించడు. అంతెందుకు. మా కాపురం ఎన్నిరోజులో నాకే తెలియదు. ఎప్పుడూ క్రొత్త అమ్మాయిల కోసం వేటాడు తూనే ఉంటాడు. నాగతేమిటో ఆలోచిస్తేనే భయమేస్తుంది. మరణమే నా సమ స్యకు పరిష్కారం కావొచ్చు''

నోట మాట రానట్టు నిలబడిపోయింది శారద. ఎంత గండం తప్పింది తనకు? ఈరోజు సునందతో మాట్లాడకపోయి వుంటే ఏదో ఒకరోజు పవన్ ఉచ్చులో యిరుక్కుపోయేదే.

''మీరు బాధపడకండి. మరణం అన్నిసమస్యలకు పరిష్కారం కాదు. మీకు ఏ సహాయం కావాల్సి వచ్చినా నాకు చెప్పండి. వస్తాను'' అంటూ శెలవు తీసు కొంది శారద.

శారద వెళ్ళిన వైపే చూస్తూండిపోయింది సునంద. ''తన మాటలు శారదకు బాగానే పనిచేశాయి. ఆమె తన భర్తపై మనసుపడిన సంగతి తను గ్రహించింది. దేవుడిలాంటి రాఘవను ఆమె అన్యాయం చేయటం సహించలేకపోయింది. పవ న్‌కు ఆడవాళ్ళ పిచ్చి ఉంది. అందమైన ఆడవాళ్ళను కవ్వించడం, వారి జీవితా లతో ఆటలాడ్డం అతని హాబీ. తన మాటలు వినైనా శారద పవన్‌పై ఆకర్షణ తగ్గిం చుకొంటుంది. మనసులో సంఘర్షణ తగ్గి భర్తను ప్రేమించడం మొదలుపెడు తుంది. అదే తనకు కావాలి. పైగా పవన్ బారి నుండి శారదను కాపాడిన పుణ్యం తనకు దక్కుతుంది'' అనుకుంది సునంద.

ఆ రోజు రాత్రి భర్త ఒడిలో తలపెట్టుకొని అంది శారద.

''మనం వేరే యింటికి వెళ్ళిపోదా మండీ. ఆ పవన్ ప్రవర్తన నాకెందుకో నచ్చటం లేదు. ప్లీజ్ నా మాట వినరూ''

ఆమె అన్ని కోరికలూ తీర్చినట్టే ఆ కోరిక కూడా తీర్చాడు రాఘవ. అయితే అతనికి తెలి యదు ఆమె కోరిక తీర్చడం వల్ల సునంద, శారద సమస్యలతోపాటు తనకు తెలియని తన సమస్య కూడా తీరిందని. ☆

## ఆర్తీ కబుర్లు

గుజరాతీ ముద్దుగుమ్మ ఆర్తీ అగర్వాల్ ఇలా కబుర్లు చెబుతోంది-

★ సినిమాలే నా జీవితం కాదు.

★ సినిమాలంటే యిష్టమే. కానీ డబ్బు కోసం నటించాల్సిన అవసరం నాకు లేదు.

★ భరతనాట్యం, కథక్ వచ్చు.

★ నాకు ఇంకా ఎఫైయిర్లు స్టార్టవ్వలేదు. మీడియా ఇంకా క్రియేట్ చేయలేదను కుంటా. హ్హ...హ్హ...హ్హ... (నవ్వు)

★ నాకో బోయ్‌ఫ్రెండ్ కావాలి. అవన్నమాట ఆర్తీ కబుర్లు.

-ప్రియ

